నమస్తే తెలంగాణ
ఆదిలాబాద్-నిర్మల్
5 | నిజామాబాద్ శుక్రవారం 14 జూన్ 2024 | ADILABAD NIRMAL

కొత్త చట్టాలపై అవగాహన ఉండాలి

మాట్లాడుతున్న ఎస్పీ జానకి షర్మిల

నిర్మల్ అర్బన్, జూన్ 13 : నూతన చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ జానకి షర్మిల అన్నారు. నిర్మల్ పట్టణంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో రిటైర్డ్ పీపీ రాములు కొత్త చట్టాలపై శిక్షణ, ఆన్‌లైన్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. కొత్త చట్టాలపై పూర్తి అవగాహన ఉండాలని, ఇందుకోసం పోలీసులందరికీ విడుతలవారీగా శిక్షణ ఇస్తామని తెలిపారు. జూలై 1వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా కొత్త చట్టాలను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఇందుకు అనుగుణంగా ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు సమర్థవంతంగా సేవలను అందించేందుకు వీలుగా ఉంటుందన్నారు.

SHANTINIKETAN HIGH SCHOOL
Brahmapuri, NIRMAL, Cell: 9177660952, 7075256666
N.HARSHITHA 2404104924 | G.SRINIDHI 2404104954 | D.S.RISHIK 2404105024 | M.PRANAVI 2404105026 | K.CHAITHANYA 2404105065
NOORA FATHIMA 2404105265 | FATIMA UNISA BEGUM 2404105267 | UMME AYEMAN 2404105341 | M.RAGHAVI 2404105579 | K.DIYA SHREE 2404105727 | G.SAI MANIKANTA SWAMY 2404105731
బస్సు సౌకర్యం కలదు.
డైరెక్టర్ & కరస్పాండెంట్ యస్.భగవతి పద్మనాభ గౌడ్ సెల్: 9440010787

నిర్మల్ సమీకృత కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న ఆశ కార్యకర్తలు

కాంగ్రెస్‌పై ఆశల కన్నెర

● ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టరేట్ల ఎదుట ధర్నా ● ఎన్నికల హామీలు అమలు చేయాలని కదంతొక్కిన కార్యకర్తలు

ఆదిలాబాద్(నమస్తే తెలంగాణ)/నిర్మల్ అర్బన్, జూన్ 13 : కాంగ్రెస్ సర్కారుపై ఆశ కార్యకర్తలు కదంతొక్కారు. ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టరేట్‌ల ఎదుట గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. 'పారితోషికం మాకొద్దు.. కనీస వేతనం కావాలి' అని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జ్ఞాపకశక్తి నిరూపణలో భాగంగా ప్రభుత్వం పరీక్షలు నిర్వహించడం సరికాదని తెలిపారు. తమకు నష్టం కలిగించే పరీక్షల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో 33 ఏండ్లు, మైదాన ప్రాంతాల్లో 19 ఏండ్ల నుంచి పనిచేస్తున్న తమకు ప్రతినెల రూ.26 వేల వేతనం చెల్లించాలని కోరారు. పనిభారం తగ్గించి జాబ్‌కార్డులు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ రూ.50 లక్షల సౌకర్యం కల్పించాలన్నారు. 2 తేదీనే వేతనాలు చెల్లించాలని కోరారు. సమస్యలు పరిష్కారం కాకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఆదిలాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్న మొల్ల కిరణ్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న, ఉపాధ్యక్షుడు లింగాల చిన్నన్న, ఆశ కార్యకర్తలు, యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నైతం శోభ, సుజాత నాయకులు గంగమ్మ, ఆశా, అర్చన, లక్ష్మీ, కాంత, పుష్పలత, రుక్మిణి, పుష్ప, సురేఖ, స్వప్న పాల్గొన్నారు. నిర్మల్‌లో జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గంగామణి, ఆశ కార్యకర్తల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు సుజాత, చంద్రకళ, విజయ, ఇంద్రమాల, అనసూర్య, రామలక్ష్మి, మంజుల, మౌనిక, రాధ, సుగుణ, సులోచన, కమల, సరిత పాల్గొన్నారు.

2వ తేదీనే వేతనాలు వేయాలి..

గతంలో ప్రతినెల 2వ తేదీనే ఆశ కార్యకర్తలకు వేతనాలు వచ్చేవి. ఇప్పుడు 26, 27వ తేదీల్లో వస్తున్నాయి. వేతనాలు ఆలస్యంగా వేయడంతో కుటుంబ పోషణ కష్టంగా మారుతున్నది. మాకు రిమ్స్‌లో వేయిటింగ్ రూం ఏర్పాటు చేయాలి. లెప్రసి, కరోనా, పల్స్ పోలియో విధులు నిర్వహించిన వారికి ఇవ్వాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలి.
- నైతం శోభ, అధ్యక్షురాలు, ఆశ కార్యకర్తల యూనియన్, ఆదిలాబాద్ జిల్లా

పరీక్షల నిర్ణయం ఉపసంహరించుకోవాలి..

జ్ఞాపకశక్తి పేరిట ఆశ కార్యకర్తలకు పరీక్షలు నిర్వహించాలనే నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి. సర్కారు నిర్ణయంతో ఆశాలు నష్టపోవాల్సిన ప్రమాదం ఉంది. సరిపడా యూనిఫాంలు సరఫరా చేయాలి. కేసీఆర్ ప్రభుత్వం ఆశాలకు ప్రతినెల 2వ తేదీనే వేతనాలు ఇచ్చింది. కాంగ్రెస్ సర్కారు నెల చివరిలో వేస్తున్నది. మాకు ప్రతినెల రూ.26 వేల వేతనం అందించాలి- **సుజాత, కార్యదర్శి, ఆశ కార్యకర్తల యూనియన్, ఆదిలాబాద్.**

ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న ఆశ కార్యకర్తలు

RAVI IIT & NEET FOUNDATION COURSE
RAVI NAGAR, NIRMAL, PH:08734-242362
VI to X CLASS
GPA 10 ASHVITHA REDDY | GPA 10 HURIYA THAMKIN | GPA 10 SHIVANI RATHNALA
హాస్టల్ వసతి కలదు
అడ్మిషన్లు ప్రారంభమైనవి
NCC సౌకర్యం కలదు
* Nursery, LKG, UKG విద్యార్థులకు Play-Way Method లో విద్యా బోధన. * I to V CBSE లో విద్యాబోధన.
* విశాలమైన ప్రాంగణం మరియు ఆహ్లాదకరమైన వాతావరణం. * అన్ని విద్యా, వైజ్ఞానిక, క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచేలా అత్యుత్తమ శిక్షణ.
* దేశభక్తి, సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాల్ని ప్రతిబింబింపజేసే విధంగా సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ.
వివరాలకై సంప్రదించండి | రవి ప్లేస్కూల్ & హై స్కూల్ | రవినగర్, నిర్మల్, ఫోన్: 08734-242362

'డబుల్' రాస్తారోకో

రాస్తారోకో నిర్వహిస్తున్న డబుల్ బెడ్రూం లబ్ధిదారులు

రెండు పడక గదులను ఇవ్వాలని లబ్ధిదారుల ఆందోళన

భైంసా, జూన్ 13 : తమకు కేటాయించిన డబుల్ బెడ్రూం ఇళ్లను వెంటనే అప్పగించాలని లబ్ధిదారులు చేపట్టిన ఆందోళన రెండో రోజు కొనసాగింది. బుధవారం భైంసా పట్టణ శివారులోని డబుల్ బెడ్రూం ఇళ్లలోకి చొరబడి నిరసన తెలిపిన లబ్ధిదారులు.. గురువారం స్థానిక బొర్ర గణేశ్ కూడలి వద్ద రాస్తారోకో నిర్వహించారు. దాదాపు రెండు గంటలపాటు ఆందోళన కొనసాగగా.. పోలీసులు ఆందోళన ప్రాంతానికి చేరుకుని వారిని సముదాయించే ప్రయత్నం చేశారు. అయినా వినిపించుకోకపోవడంతో ఆర్డీవో కోమల్‌రెడ్డి, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ వారితో మాట్లాడారు. డబుల్ బెడ్రూంలు పూర్తి స్థాయిలో నివాసయోగ్యంగా లేవని, నీరు, విద్యుత్, పారిశుధ్య వసతులు లేవని చెప్పారు. రూ.5.60 కోట్లతో వసతుల కల్పనకు ప్రభుత్వానికి నివేదించామన్నారు. ఇప్పటికే సమస్య కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, పక్షం రోజుల్లో పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అయినా లబ్ధిదారులు వినిపించుకోకుండా డబుల్ బెడ్రూం ఇళ్లలోనే ఉంటామంటూ వెళ్లిపోయారు.

వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి

మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షి షా

ఎదులాపురం, జూన్ 13 : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యాధికారులతో సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభమైనందున వరదల వల్ల నష్టం కలుగకుండా ముందస్తుగా శిథిలమైన, కూలిపోయే స్థితిలో ఉన్న వాటిని గుర్తించి కూల్చి వేయాలన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి వరదలకు మునిగిపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలని, లీకేజీలను గుర్తించి మరమ్మతులు చేపట్టాలన్నారు. మంచినీటి ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ ద్వారా శుభ్రపరచాలన్నారు. ప్రతి మంగళ, శుక్రవారాల్లో డ్రై డేను నిర్వహించాలని సూచించారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. గతేడాది హైరిస్క్ ఏరియాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన, డీఐవో వైసీ శ్రీనివాస్ ఉన్నారు.

రూ.3.15 లక్షల నిషేధిత గుట్కా స్వాధీనం

ముగ్గురిపై కేసు నమోదు : డీఎస్పీ జీవన్‌రెడ్డి

ఎదులాపురం, జూన్ 13 : ప్రభుత్వం నిషేధించిన గుట్కాను స్వాధీనం చేసుకుని, ముగ్గురిపై కేసు నమోదు చేశామని ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మావల పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. మావల పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆదర్శనగర్‌లో గల అపార్ట్‌మెంట్‌లో రిక్షాకాలనీకి చెందిన షేక్ అప్సర్, భుక్తాపూర్‌కు చెందిన అక్రం, మన్సూర్‌లు అద్దెకు తీసుకున్న ఫ్లాట్‌లో నిలువ ఉంచిన గుట్కాను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మావల ఎస్ఐ విష్ణువర్ధన్‌కు అందిన సమాచారం మేరకు బుధవారం రాత్రి సిబ్బందితో కలిసి దాడి చేసి షేక్ అప్సర్‌ను అదుపులోకి తీసుకున్నామన్నారు. అక్రం, మన్సూర్‌లు పరారీలో ఉన్నారని తెలిపారు. వీటి విలువ రూ.3.15 లక్షలు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ ఫణిధర్ పాల్గొన్నారు.

మావల పోలీస్‌స్టేషన్‌లో వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ జీవన్‌రెడ్డి

పిడుగుపాటుతో కూలీ మృతి

రామ్ పాకికర్ (ఫైల్)

తానూర్, జూన్ 13 : ఎల్వత్ గ్రామ శివారులో గురువారం పిడుగుపాటుతో జాదవ్ రామ్ పాకికర్(45) పిడుగుపాటుతో మృతి చెందినట్లు ఏఎస్ఐ శ్యాముల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని బోకర్ తాలుకా నాందేడ్ జిల్లా పాకి గ్రామానికి చెందిన జాదవ్ రామ్ పాకికర్ పదేండ్ల నుంచి పాలేరుగా పనిచేస్తున్నాడు. చేనులో పనులు ముగించుకుని సాయంత్రం 4 గంటల ప్రాంతంలో ఇంటికి ఇస్తున్నారు. ఈ క్రమంలో ఉరుములతో కూడిన వర్షం కురిసి అతనిపై పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. జాదవ్‌కు ఒక కొడుకు లోక్ డోబ, భార్య రేణుక ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ పేర్కొన్నారు.

జీలుగ విత్తనాల కోసం పడిగాపులు

వానకాలం ప్రారంభమైన నేపథ్యంలో గురువారం ఉదయం నుంచే జీలుగ విత్తనాల కోసం వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద రైతులు బారులుదీరారు. ఇటీవల వచ్చిన విత్తనాలు సరిపోక పోవడంతో వ్యవసాయ శాఖ అధికారులు మరో విడుతగా తెప్పించారు. విత్తనాలు పంపిణీ చేస్తున్నారని తెలుసుకున్న రైతులు పట్టాదార్ పాసుబుక్స్‌తో తరలివచ్చారు. వరుస క్రమంలో రైతులకు టోకెన్లను అధికారులు అందించారు. ఈ విషయమై ఏవో అసం రవి అడుగగా.. రైతులకు సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.
- ఖానాపూర్ టౌన్, జూన్ 13

వ్యవసాయ శాఖ కార్యాలయం ఆవరణలో రైతులు

GURUKUL HIGH SCHOOL (E/M)
(Registered by Govt of T.S.)
Priyadarshini Nagar, Road No.1, NIRMAL
Cell No. 9603636446
A Different School of Thought..... FOR NURSERY TO GRADE X
Our Special And Focussed Features
● Inspiring Excellence Every day with well Qualified Dedicated Teachers
● Empowering Minds, Shaping Futures, Where Dreams Take Flight
● Dare to Dream, Learn to Achieve. Achieve Success
● Poineering Education for Tomorrow. Discover Creative, Audio-visual Activity Room
● CCTV Camera For Security
● Integration of Technology, High Standard Co-curriculum & Extra Curriculum Activities
● Personality Development, Special Focus on Slow Learners and Spoken English
● Spacious indoor Play Area
Pride of Nirmal
ADMISSIONS OPEN
Learning by doing
Clean and Hygenic Environment
Audio & Visual Teaching
Principal SYED ABBAS (M.A. B.Ed) Cell: 96036 36446

పశువులను అక్రమంగా రవాణా చేస్తే చర్యలు

నిర్మల్ చైన్‌గేట్, జూన్ 13 : పశువులను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో ఎస్పీ జానకి షర్మిలతో కలిసి పశువుల అక్రమ రవాణా, మాదక ద్రవ్యాల నిర్మూలన వంటి అంశాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. అంతర్రాష్ట్ర, జిల్లా చెక్‌పోస్టుల వద్ద పోలీసులు, పశు సంవర్ధకశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాలన్నారు. ఎస్పీ మాట్లాడుతూ.. అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో 27 చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఎస్పీ గంగారెడ్డి, డీఈవో రవీందర్‌రెడ్డి, డీపీవో శ్రీనివాస్, జడ్పీ సీఈవో గోవింద్, డీఎంహెచ్‌వో ధన్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించాలి

నులి పురుగు నివారణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 20న నిర్వహించనున్న జాతీయ నులి పురుగుల నియంత్రణ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని ఆదేశించారు. 1-19 ఏళ్ల లోపు పిల్లలు జిల్లాలో 1.92 లక్షల మంది ఉన్నారని, ప్రతి ఒక్కరికి మాత్రలు మింగించాలన్నారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో ధన్‌రాజ్, డీఆర్డీవో విజయలక్ష్మి, జడ్పీ సీఈవో గోవింద్, డీపీవో శ్రీనివాస్, డీడబ్ల్యూవో నాగమణి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పీ

WELCOME to New Academic Year (2024-25)
No.1 Brand institutions in NIRMAL
DEEKSHA DEGREE COLLEGE: B.Sc: M.P.Cs, M.St.Cs, M.P.C, Data Science, B.Z.C; B.Com: B.Com, Computers, Business Analytics
DEEKSHA JUNIOR COLLEGE: MPC + IIT-JEE&EAPCET; BPC + NEET & EAMCET; CEC & MEC
CHANAKYA HIGH SCHOOL: IIT & NEET FOUNDATION, DIGITAL LEARNING PLATFORM, VALUE-BRAND EDUCATION, NURSERY to X CLASS
DAY & RESIDENTIAL
Admissions Open 2024-25
For more information please contact:
Ph: 9063203850, 9989949955, Priyadarshini Nagar, Nirmal